నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 27 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 27, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12



ధాన్యం సేకరణకు సర్వం సిద్ధం

## కొనుగోళ్లకు వేళాయె



- జిల్లాలో 420 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం
- వానకాలంలో 3.78 లక్షల ఎకరాల్లో వరిసాగు
- 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రణాళికలు
- ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బీ-గ్రేడ్‌కు రూ.2,183 మద్దతు ధర
- కేంద్రాల వద్ద రైతులకు సౌకర్యాల కల్పన

2

**వానకాలం సీజన్ ధాన్యం** సేకరణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జిల్లాలో మొత్తం 420 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ సర్కారు రైతుల కోసం ఏటా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నది. మద్దతు ధరతో ధాన్యం సేకరించి నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నది. ప్రభుత్వ చేయూతతో జిల్లాలో ఈ వానకాలంలో 3.78 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. 9,57,375 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో రైతుల అవసరాలకు, ఇతరత్రా బహిరంగ కొనుగోళ్లు పోగా.. సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి పక్కాగా సేకరణ పూర్తిచేయనున్నారు.

*– సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 26*



గజ్వేల్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## గజ్వేల్‌లో..

# లక్ష మెజార్టీ రావాలి

### గజ్వేల్ ప్రజలు నియత్ గల్లోళ్లు

- గతంలో గజ్వేల్ ఎట్లుండే.. ఇప్పుడెట్లుంది..
- కేసీఆర్ రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం
- నవంబర్ 30 తర్వాత టూరిస్ట్ నేతలు ఇక్కడ కనపడరు
- నా వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పనిచేసి పెట్టా..
- గజ్వేల్ ప్రజలు కేసీఆర్ వెంటే ఉంటారు..
- తెలంగాణలో వందశాతం మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే..
- ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తాం
- గజ్వేల్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు

మధ్య పేజీల్లో..

**గజ్వేల్ ప్రజలు నియత్ గల్లోళ్లు** అని, సీఎం కేసీఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తారని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం గజ్వేల్‌లో నియోజకవర్గ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ గజ్వేల్‌కు రావడం ప్రజలందరి అదృష్టమని, కేసీఆర్ రాక ముందు గజ్వేల్ ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉందనే విషయాన్ని అందరూ ఒకసారి గుర్తుతెచ్చుకోవాలన్నారు. ఈసారి గెలిస్తే నెలకు ఒకసారి గజ్వేల్ ప్రజలతో గడుపుతానని కేసీఆర్ మాట ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికలు ఉన్నాయని గజ్వేల్‌కు చాలామంది వచ్చి ఏదేదో మాట్లాడుతూ, మనల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. నవంబర్ 30 తరువాత వారెవరూ ఇక్కడ కనిపించరన్నారు. గజ్వేల్ ప్రాంత అభివృద్ధి విషయంలో సీఎం కేసీఆర్‌కు ఉన్న శ్రద్ధ ఇతర ప్రాంత నేతలకు ఎందుకు ఉంటదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరిగి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది స్థానాల్లో కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడి పనిచేసి సీఎం కేసీఆర్‌కు అఖండ విజయాన్ని కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. సద్దితిన్నరేవును తలవాలన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. *– గజ్వేల్, అక్టోబర్ 26*

## భగ్గుమన్న రైతులోకం

### రైతుబంధుపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదుపై ఆగ్రహావేశాలు

- ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్
- హస్తం తీరును ఎండగట్టిన రైతులు
- రైతు వ్యతిరేక చర్య అని అభివర్ణన



బెజ్జంకిలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

6

## బీఆర్ఎస్‌తోనే పేదల సంక్షేమం

- ప్రజల కష్టం తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్‌ను మరోసారి దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట మండలంలో ఎన్నికల ప్రచారం

మధ్య పేజీల్లో..



చేగుంట మండలం బోనాల్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి



చేర్యాల: చిట్యాల గ్రామంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

### సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- మీ కష్టసుఖాల్లో తోడుంటా...
- కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత విధానాలు
- జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల మండలంలో విస్తృత ప్రచారం
- బోనాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన మహిళలు
- ఏ ఊరికి వెళ్లినా అపూర్వ ఆదరణ

7